క్లుప్తంగా

శ్రీవారి గోసంరక్షణ పథకానికి రూ.లక్ష విరాళం


దాతకు విరాళం బాండ్ పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

ద్వారకాతిరుమల: శ్రీవారి గోసంరక్షణ పథకానికి ఒక భక్తురాలు బుధవారం రూ. 1,00,008 విరాళంగా అందజేశారు. నూజివీడుకు చెందిన నీలాద్రమ్మ ముందుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా ఆలయ సూపరింటెండెంట్ మద్దాల శ్రీను దాతకు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

పాఠశాలల్లో 'హ్యాండ్‌వాష్'

కొయ్యలగూడెం: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పరింపూడి జెడ్పీ బాలికోన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలో హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించి చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చేతుల పరిశుభ్రతతోనే వ్యాధుల నిర్మూలన అనే కార్యక్రమాన్ని వారం రోజులపాటు క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు విశ్వనాథశర్మ, గొలిశెట్టి వాసు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యాసామగ్రి, స్వీట్లు పంపిణీ చేశారు. బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు అంతర్జాతీయ బాలికా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. రిటైర్డ్ ఎంఈఓ ఎస్కే అమీర్ భాష, సిరివెళ్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బస్సు టైర్ పంక్చర్‌తో ప్రయాణికుల పడిగాపులు

కుక్కునూరు: ఆర్టీసీ బస్సు వెనక టైర్లు రెండు పంక్చర్ కావడంతో దాదాపు మూడు గంటల పాటు బస్సు నిలిచి ప్రయాణికులు అవస్థలు పడ్డారు. జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు బుధవారం భద్రాచలం నుంచి రాజమండ్రి వెళ్తుండగా కుక్కునూరు మండలంలోని మారేడుబాక గ్రామ సమీపంలో బస్సు వెనక టైర్లు రెండు పంక్చరయ్యాయి. బస్సు డ్రైవర్ టైర్లు మార్చడానికి దాదాపు మూడు గంటల సమయం పట్టింది. దీంతో ప్రయాణికులు రోడ్డు పక్కనే చెట్టు కింద వేచి చూడాల్సి వచ్చింది.

మోషేన్‌రాజును కలిసిన గుర్రాల


మోషేన్‌రాజును కలిసిన గుర్రాల రవికుమార్

కామవరపుకోట: భీమవరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజును బుధవారం జిల్లా ఎస్సీ ఎస్టీ కేసుల విజిలెన్స్ మెంబర్ గుర్రాల రవి కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారానికి కృషి చేసి బాధితులకు అండగా నిలవాలని కొయ్యే మోషేన్‌రాజు సూచించినట్లు రవికుమార్ తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత


నాగమణికి సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు తదితరులు

పోలవరం రూరల్: ప్రగఢపల్లి గ్రామానికి తొంట హరికృష్ణ పొలంలో మోటార్ మరమ్మతులు చేస్తుండగా, విద్యుదాఘాతానికి గురై ఇటీవల మృతిచెందాడు. రైతు కుటుంబ ఆర్థిక పరిస్థితిని వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫార్సు చేశారు. బుధవారం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును రైతు హరికృష్ణ కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే బాలరాజు అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకు, హరికృష్ణ భార్య తొంటా నాగమణి, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆడపిల్లలను రక్షించాల్సిన బాధ్యత అందరిదీ


కార్యక్రమంలో మాట్లాడుతున్న టీఎన్ స్నేహన్

జంగారెడ్డిగూడెం: ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఏలూరు జిల్లా సచివాలయాల శాఖ సామాజిక ప్రవర్తన మార్పు సమాచార విభాగం జిల్లా సమన్వయ కర్త టీఎన్ స్నేహన్ అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని జంగారెడ్డిగూడెంలోని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం ప్రిన్సిపాల్ నంబూరి ఝాన్సీరాణి అధ్యక్షతన నిర్వహించారు. బాలికలకు 'రక్త హీన నిర్మూలన- బాల్య వివాహాల నిరోధం' అనే అంశంపై బాలలకు స్నేహన్ అవగాహన కల్పించారు. అనంతరం గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వైస్ ప్రిన్సిపాల్ అరుణ, ఏఎన్ఎం మంగ, మహిళా పోలీసు ఎస్తేరు రాణి, వార్డు డేటా ప్రోసెసింగ్ కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి భరోసా.. జగనన్న ఆరోగ్య సురక్ష

పోలవరం రూరల్: పేదలు అనారోగ్యంతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని చేగొండిపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అందించే ఉచిత వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ద్వారా ఎన్నో పేద కుటుంబాలను ఆదుకుందన్నారు. సకాలంలో పేదవాడికి వైద్యం అందించాలనే జగనన్న ఆరోగ్య సురక్ష చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, సర్పంచ్ దారం సీతామహాలక్ష్మి, ఎంపీటీసీ దాపర్తి మోహన్‌రావు, ఎంపీడీవో జి.శ్రీను, సీఐ కె.విజయ్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పాతాల వెంకటేశ్వరరావు, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

కుక్కునూరు: ఉప్పేరు సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందించారు. వ్యాధి తీవ్రతను బట్టి ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు ప్రభుత్వం అందిస్తున్న వరం అని వైఎస్సార్‌సీపీ నాయకులు పరవా రామిరెడ్డి పేర్కొన్నారు. తహసీల్దార్ డీఎల్ ప్రమద్వర, నాయకులు కుచ్చర్లపాటి నరసింహరాజు, ఆవుల బాలక్రిష్ణారెడ్డి, బ్రహ్మనందరెడ్డి, బచ్చలకూర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మాజీగూడెంలో...

లింగపాలెం: ధర్మాజీగూడెం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీటీసీ మేకల రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. శిబిరంలో వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రజాప్రతినిధుల చేతుల మీదగా మందులు, కిట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ మురళీకృష్ణ, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొఠారి మోహన్, పార్టీ నాయకులు కొత్తూరి రమేష్, గుండిమేడ శ్రీనువాసరావు, నూతులపాటి శ్రీను, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


పోలవరం రూరల్: చేగొండిపల్లిలో వైద్యశిబిరంలో మందులు పరిశీలిస్తున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు


కొయ్యలగూడెం: మంగపతిదేవిపేట వైద్యశిబిరంలో రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న దృశ్యం


చింతలపూడి: చింతంపల్లి సచివాలయంలో ఆరోగ్య సురక్ష కార్డును అందజేస్తున్న దృశ్యం

చింతంపల్లిలో...

చింతలపూడి: మండలంలోని చింతంపల్లి సచివాలయంలో బుధవారం సర్పంచ్ తాండ్ర రామకృష్ణారావు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వైద్యులు గ్రామస్తులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, సర్పంచ్ తాండ్ర రామకృష్ణారావు, మండల పరిషత్ చీఫ్ విప్ కె రామారావు, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, ఎంపీడీఓ మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

400 మందికి వైద్యసేవలు

కొయ్యలగూడెం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగపతిదేవిపేట గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఎంపీడీవో ఆర్.బేబీశ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ గంజిమాల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి పాల్గొని రోగులకు ఔషధాల కిట్లను పంపిణీ చేశారు. శిబిరంలో 400 మందికి పైగా రోగులకు వివిధ ఆరోగ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ప్రారంభించి వాటి రుచి, నాణ్యతల పట్ల ప్రజాప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేసి నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, ఎంపీటీసీ తేలే శ్రీనివాస్, చిడిపి రవి, చిడిపి వెంకటరమణ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష


ద్వారకాతిరుమల: రామన్నగూడెంలో రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందజేస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ద్వారకాతిరుమల: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజారోగ్యానికి రక్షణగా నిలుస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని రామన్నగూడెంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రంలో ఎమ్మెల్యే తలారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైద్య శిబిరంలో రోగులకు అందుతున్న సేవలు, సౌకర్యాలను ఆయన పరిశీలించి, వైద్యులకు పలు సూచనలు సలహాలనిచ్చారు. ఆ తరువాత రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఖరీదైన విద్య, వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, ఎంపీటీసీ జిత్తుక విజయలక్ష్మి, జిత్తుక శ్రీను, కేతా కోటేశ్వరరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నార్ని నాగయ్య, పెద్దిరెడ్డి జ్యోతిశ్రీనివాస్, పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, ద్వారకా తిరుమల సొసైటీ చైర్‌పర్సన్ గుర్రాల లక్ష్మణ్, బొండాడ వెంకన్నబాబు తదితరులున్నారు.

406 మందికి వైద్య పరీక్షలు

కామవరపుకోట: రాష్ట్రంలో ప్రతి కుటుంబంలోని వారు ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ కడిమి రమేష్ అన్నారు. మండలంలో బుధవారం ఉప్పలపాడు, రామన్నపాలెం గ్రామాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 406 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మిడతా రమేష్ బాబు, ఎంపీడీఓ కె.శ్రీదేవి, మండల వైద్య అధికారి డాక్టర్ సునీల్ వర్మ, సర్పంచులు ఉద్దండ ధనలక్ష్మి, రాయంకుల తులసి, వైస్ ఎంపీపీ కనికెళ్లి రత్నకుమారి, కామవరపుకోట సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంగాదేవి, సచివాలయం కన్వీనర్ యేసుపాదం, సాయల స్వాతి, అన్నవనేని రాజశేఖర్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాసపురంలో ఆరోగ్య సురక్ష

జంగారెడ్డిగూడెం రూరల్: శ్రీనివాసపురంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు వైద్య సేవలు అందించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మండల ప్రత్యేక అధికారి రాము, సర్పంచ్ యడ్లపల్లి రాధిక, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ జజ్జవరపు తాతారావు, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యం

టి.నరసాపురం: ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం కల్పిస్తూ, రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహిస్తున్నట్లు జంగారెడ్డిగూడెం డీఎల్‌పీవో ఎండీ రజావుల్లా అన్నారు. రాజుపోతేపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ డి.లక్ష్మి వెంకటేశ్వరరావు, సర్పంచ్ బొంతు రమాదేవి అంజిబాబు, ఎంపీటీసీ బొడ్డపాటి రాంబాబు, తహసీల్దార్ జేవీ సుబ్బారావు, ఎంపీడీవో మంగాకుమారి, ఎంఈవో కళ్యాణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, మండల వైద్యాధికారులు జె.కల్పనా రాణి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



కుక్కునూరు: ఉప్పేరులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది


లింగపాలెం: ధర్మాజీగూడెంలో ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం


కామవరపుకోట: ఉప్పలపాడులో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ రమేష్


జంగారెడ్డిగూడెం రూరల్: శ్రీనివాసపురంలో వైద్య పరీక్షలు చేయించుకున్న జెడ్పీటీసీ, ఎంపీపీ


టి.నరసాపురం: రాజుపోతేపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న దృశ్యం

జగన్ పాలనలో వ్యవసాయం పండగే


వైఎస్సార్ జలకళ యూనిట్లను రైతులకు పంపిణీ చేస్తున్న పోలవరం ఎమ్మెల్యే బాలరాజు

కొయ్యలగూడెం: వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం వైఎస్సార్ జలకళ బోరు యూనిట్లను లబ్ధిదారులైన రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో వైఎస్సార్ జలకళ వలన రైతులకు ఎక్కువగా లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. విడతల వారీగా అర్హులైన అందరికీ వైఎస్సార్ జలకళ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాజవరం పంచాయతీ పరిధిలోని నలుగురు రైతులకు, యర్రంపేట పంచాయతీ పరిధిలోని ముగ్గురు రైతులకు సుమారు రూ.8.09 లక్షలు విలువైన బోరు యూనిట్లను అందజేశారు. ఎన్ఆర్ఈజీఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పాసం నాగమణి, ఎంపీడీవో ఆర్.బేబీశ్రీలక్ష్మి ఏపీవో కె.నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు మంతెన సోమరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, ఏఎంసీ వైస్ చైర్మన్ తాడిగడప రామకృష్ణ, జగనన్న సచివాలయాల మండల కోఆర్డినేటర్ నూకల రాము, చిక్కాల దుర్గాప్రసాద్, ఘంటసాల మధు, ఎస్కే బాజీ, చింతలపూడి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఆగమ విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత


సర్టిఫికెట్లు అందుకున్న ఆగమ విద్యార్థులతో శ్రీవారి దేవస్థానం ఈఓ త్రినాథరావు

ద్వారకాతిరుమల: ఆగమ విద్యను పూర్తిచేసిన విద్యార్థులు అర్చకులుగా స్థిరపడి, హిందూమత అభివృద్ధికి కృషి చేయాలని శ్రీవారి దేవస్థానం ఈఓ వేండ్ర త్రినాధరావు అన్నారు. ద్వారకాతిరుమల శివారు లక్ష్మీపురంలోని శ్రీవారి దేవస్థానం ఆగమ పాఠశాలలో ప్రవేశ, వర, ప్రవర (6 సంవత్సరాల) ఆగమ విద్యను పూర్తిచేసిన 13 మంది విద్యార్థులకు ఆయన ఉపకార వేతనాల చెక్కులు, సర్టిఫికెట్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ త్రినాధరావు మాట్లాడుతూ తమ ఆగమ పాఠశాలలో చేరే ప్రతి విద్యార్థి పేరున రూ.1.50 లక్షలను బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తామన్నారు. ఆరేళ్ల విద్య పూర్తయిన తరువాత వారు బయటకు వెళ్లే సమయంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ నగదు, దానిపై వచ్చే వడ్డీని విద్యార్థికి అందిస్తున్నట్టు చెప్పారు. ఈ నగదు వారు స్థిరపడేంత వరకు జీవన భృతిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆగమ పాఠశాల ప్రిన్సిపాల్ డి.వంశీకృష్ణ తదితరులున్నారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం


బోడిగూడెం జెడ్పీ హైస్కూల్లో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు

కొయ్యలగూడెం: బాలికలపై కొనసాగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రకటించింది అని జిల్లా విద్యా, వైద్య స్టాండింగ్ కమిటీ సభ్యురాలు జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. బోడిగూడెం జెడ్పీ హైస్కూల్లో సర్పంచ్ కడకట్ల గడ్డియ్య, హెచ్ఎం గిద్దే శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమాల రామారావుతో బాలికా చట్టాల గురించి వివరించారు. ఈ సందర్భంగా బాలికలతో కలసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో ఆర్ బేబీ శ్రీలక్ష్మి, సర్పంచుల చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏలేటి చిన్న తుక్కయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికీ మేలు


చేగొండిపల్లిలో సంక్షేమ లబ్ధి కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

పోలవరం రూరల్: జగనన్న ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ మేలు చేకూర్చడం జరిగిందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. పోలవరం మండలం చేగొండిపల్లి, మామిడిగొంది, గుంజరం, సింగన్నపల్లి గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఆయా కుటుంబాలకు ఎంత సంక్షేమ లబ్ధి చేకూరిందో ఎమ్మెల్యే వివరించారు. ఈ ప్రభుత్వంలో తమకు ఎంతో మేలు జరిగిందని, మళ్లీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాలంటూ పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యే ఎదుట ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేదవాడికి ప్రతి పథకం అందాలనే ఉద్దేశ్యంతోనే వలంటీర్‌లను ఏర్పాటు చేయడంతో పాటు సచివాలయ వ్యవస్థను కూడా ఏర్పాటు చేశారన్నారు. దీంతో దళారులతో పనిలేకుండా నేరుగా లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ లబ్ధి అందించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామాల్లో ఉన్న నిర్వాసితులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ స్థానిక అధికారులు సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. నిర్వాసితుల సమస్యలను కూడా ఆయన ఓపిగ్గా తెలుసుకున్నారు. సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, సర్పంచ్ జారం సీతారామలక్ష్మి, ఎంపీటీసీలు దాపర్తి మోహన్‌రావు, కుంజం చిట్టెమ్మ, దెగపాటి హరిరామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ దాకే మంగాయమ్మ, ఎంపీడీవో జి.శ్రీను, రెవెన్యూ కార్యాలయ సూపరింటెండెంట్ ఎస్.ప్రసాద్, గూటాల సొసైటీ అధ్యక్షుడు సుంకర అంజిబాబు, కోఆప్షన్ సభ్యుడు ఎస్కే చాన్ పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్


కమిషనర్‌కు స్వామివారి మొమెంటో అందజేత

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల చినవెంకన్న ఆలయాన్ని రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ సత్యన్నారాయణ బుధవారం సాయంత్రం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ముందుగా దేవస్థానం ఈఓ వేండ్ర త్రినాధరావు, అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు ఆయనకు శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలుకగా ఆలయ ఈఓ త్రినాధరావు చినవెంకన్న మొమెంటోను, ప్రసాదాలను అందజేశారు. కమిషనర్ వెంట దేవదాయశాఖ డీసీ విజయరాజు, ఏసీ సీహెచ్ రంగారావు తదితరులున్నారు.

శ్రీవారి సేవలో...

ద్వారకాతిరుమల: శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లిఖార్జున స్వామివార్ల దేవస్థానం ఈఓ దంతులూరి పెద్దిరాజు, ద్వారకాతిరుమల చినవెంకన్న సుప్రభాత సేవలో బుధవారం తెల్లవారుజామున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు ఆయనకు వేద ఆశీర్వచనాన్ని పలుకగా, ఆలయ సూపరింటెండెంట్ రమణరాజు శ్రీవారి మొమెంటోను, ప్రసాదాలను అందజేశారు.

నూజివీడు ఎమ్మెల్యేను కలిసిన గిరిబాబు

జంగారెడ్డిగూడెం: నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావును బుధవారం ఏలూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు గిరిబాబు గౌడ్ తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో పార్టీ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించినట్లు చెప్పారు.

ద్విచక్ర వాహనాల చోరీపై బెంబేలు

కొయ్యలగూడెం: ద్విచక్ర వాహనాల వరుస చోరీలతో కొయ్యలగూడెం మండల వాసులు బెంబేలెత్తుతున్నారు. మండల కేంద్రంలో పక్షం రోజుల వ్యవధిలో దాదాపు పదివరకు మోటార్ సైకిళ్లు చోరీ అయ్యాయి. బుధవారం ఒక వ్యాపారితోపాటు మరో రిటైర్డ్ ఉపాధ్యాయుడికి చెందిన మోటార్ సైకిళ్లు చోరీ కావడంతో వాహనదారులు తల్లడిల్లుతున్నారు. షాపు ముందు ఉంచి ఐదు నిమిషాల వ్యవధిలో షాపింగ్ చేసుకుని తిరిగి వచ్చేసరికి బైక్ కనిపించకుండా పోయిందని ఒకరు, రాత్రి ఇంటి వద్ద ఉంచిన బైకు తెల్లవారేసరికి మాయమైందని మరొకరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల్లో రెండు మోటార్‌సైకిళ్లు చోరీకి గురైనట్లు కేసులు నమోదయ్యాయని హెచ్‌సీ బాబూరావు తెలిపారు.

ఆక్రమణల తొలగింపుపై నోటీసుల అందజేత

కుకునూరు: డ్రెయినేజీపై అక్రమ నిర్మాణాలను తొలగించాలని కుక్కునూరు పంచాయతీ అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు అందించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మోహన్ మాట్లాడుతూ డ్రెయినేజీపై అక్రమ కట్టడాల వలన మురుగునీటి పారుదల సక్రమంగా ఉండడంలేదని వెంటనే ఆక్రమణలు తొలగించాలని నోటీసులు అందించినట్లు చెప్పారు.